MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 12 -06-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# రావిర్యాలలో రైతుల భూములపై కన్నేసిన ప్రభుత్వం

- ఎక్కడ ఖాళీ భూములు కనిపిస్తే అక్కడ గద్దల్లా వాలుతున్న ప్రభుత్వం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- అసలు హౌసింగ్ బోర్డ్ కు అలర్ట్ చేసిన సర్వే నంబర్ ఎంత...?
- రైతులు సాగు చేస్తున్న వ్యవసాయ భూమి సర్వే నంబర్ ఎంత...?
- రైతుల భూములను లాక్కోవాలని చూస్తే మరో లగచర్లను చూపిస్తామన్న సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం మండలం రావిర్యాల గ్రామానికి చెందిన దళిత రైతులు తాతలనాటినుండి కొంగర ఖుర్దు సర్వే నంబర్ 73 ఎ లో 42 ఎకరాల భూమిని సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు 2009 లో అప్పటి ప్రభుత్వం దిల్ కంపెనీకి. అలెర్ట్ చేసింది ఇప్పుడు హౌసింగ్ బోర్డ్ అధికారులు ఇ భూమి 289 సర్వే నంబర్ అని ఈ భూమిని మాకు ప్రభుత్వం అలర్ట్ చేసిందని బుధవారం ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పోలీస్ బందోబస్తు తో జేసిబి లను తీసుకొచ్చి భూమిని చదును చేయడానికి చూడగా విషయం తెలుసుకున్న రైతులు ఒక్కసారిగా చేరుకొని జేసిబిలను అడ్డుకోవడానికి ప్రయత్నించగా పోలీసులు రైతులను అడ్డుకున్నారు పోలీసులకు, అధికారులకు,రైతుల మధ్య కొద్దిసేపు తోపులాట జరిగింది.రైతులు తమకు న్యాయం చేయాలని స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కి సమాచారమివ్వగా రైతుల పక్షాన మాట్లాడుతూ..

2లో

# ప్రభుత్వ ఆసుపత్రిలో బాలుడి కిడ్నాప్

## చేధించి పట్టుకొని తల్లితండ్రులకు అప్పగించిన నల్లగొండ పోలీసులు..




**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం 20 నెలల బాలున్ని కిడ్నాప్ చేసిన ఘటన జిల్లా వ్యాప్తంగా చర్చనియాంశంగా మారింది. బాలుడి కిడ్నాప్ ను ఛాలెంజ్ గా తీసుకున్న పోలీసులు వెంటనే అప్రమత్తమై, ఘటన జరిగిన గంటలలోపే ఛేదించి, సురక్షితంగా కాపాడి తల్లితండ్రులకు బాలుడిని నల్లగొండ జిల్లా పోలీసులు అప్పగించారు. నల్లగొండ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మంగళవారం మధ్యాహ్నం నల్లగొండ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో, గుర్తు తెలియని వ్యక్తులు 20 నెలల బాలుడిని కిడ్నాప్ చేశారన్న పిర్యాదు రావడంతో, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు, నల్లగొండ డీఎస్పీ కె.శివరాంరెడ్డి ఆధ్వర్యంలో, పోలీస్ సిబ్బంది నాలుగు బృంధాలుగా ఏర్పడి, ఆసుపత్రిలోని సీసీ టివి కెమెరాలను పరిశీలించి, ఆర్టీసీ బస్ స్టాండ్ లో విచారణ జరిపి సమాచారము సేకరించి, సాంకేతిక పరిజ్ఞానంతో,

మిగతా 2లో

# గిరిజన బాలుర గురుకుల ఇంటర్మీడియట్ దరఖాస్తులకు ఆహ్వానం

## ప్రిన్సిపాల్ నందగిరి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపుర్, జూన్ 11(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలం కేంద్రంలోని గిరిజన బాలుర గురుకుల ఇంటర్మీడియట్ కళాశాలలో మిగిలిన ఖాళీల భర్తీకి అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి. ఎంపిసి,బైపిసి గ్రూపులలో ప్రవేశాలు కలదు. యస్.టి ( ఎస్టి) విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా ప్రిన్సిపాల్ నందగిరి లింగస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశం కోసం అభ్యర్థులు క్యాస్ట్ సర్టిఫికేట్, ఇన్కమ్ సర్టిఫికేట్, ట్రాన్స్ఫర్ మెమో (టీ.సి) వంటి పత్రాలతో కళాశాలలో ప్రత్యక్షంగా 16-06-2025 రోజున హాజరై అడ్మిషన్ నమోదు చేసుకోవలెను. ప్రిన్సిపాల్ టీజీటీడబ్ల్యూయుఆర్జెసి (బాయ్స్), సంస్థాన్ నారాయణపుర్యాదాద్రి భువనగిరి జిల్లా

# ఆటపాటలతో పూర్వ ప్రాథమిక విద్య

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్)** బడి ఈడు పిల్లలను బడిలో ఉంచాలని ఎంపీడీవో సునిత అన్నారు. బుధవారం మండల పరిధిలోని పెదనెమిలలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సునీత మాట్లాడుతూ అంగన్వాడిలో ప్రీస్కూల్ పిల్లలకు ఆటపాటలతో అభినయ గేయాలతో విద్యను అందించటం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడిలో పౌష్టికాహారంతో పాటు పూర్వ ప్రాథమిక విద్య అందుతుందని తెలిపారు.ఈనాటి కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కె. వినోద అంగన్వాడి టీచర్లు వల్లమల్ల నాగమణి, నాగం కవిత తదితరులు పాల్గొన్నారు.

# రావిర్యాలలో రైతుల భూములపై కన్నేసిన ప్రభుత్వం

భూములను లాక్కోవాలని చూస్తే మరో లగచెర్లను చూపిస్తామన్న సబితా ఇంద్రారెడ్డి రావిర్యాల గ్రామ నిరుపేద రైతుల అసైన్డ్ భూముల పై కన్నేసిన కాంగ్రెస్ ప్రభుత్వం హౌసింగ్ బోర్డ్ ను అడ్డం పెట్టుకొని తెరగా భూములను లాక్కోవాలని చూస్తే మేము చూస్తూ ఊరుకో బోమని ప్రభుత్వానికి ఒక్క గుంట భూమి కూడా ఇచ్చేది లేదని రైతుల తరపున తెగేసి చెప్పిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి రైతుల పక్షాన నిలబడి కొట్లాడడానికి వెనుకడుగు వేసేది లేదని చెప్పారు మరొక్కసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే ధర్నాలు రాస్తారోకోలతో ప్రభుత్వం పై తీవ్ర వత్తిడి తెస్తామని మరో లగచెర్లను చూపిస్తామిని నిప్పులు చెరిగారు.రైతులు కొన్ని సంవత్సరాలుగా 74 సర్వే నంబర్లో42 ఎకరాలు సాగుచేసుకుంటూ పన్ను చెల్లింపులు కూడ చేశారని.74 సర్వే నంబర్ కాక పోతే పన్ను ఎలా కట్టించుకున్నారని ప్రశ్నించారు.అప్పట్లో హౌసింగ్ బోర్డ్ కోసం సర్వే నంబర్ 289 లో ఇచ్చారని అక్కడ వదిలేసి రైతులు సాగు చేసుకుంటున్న దళితుల పై



దౌర్జన్యం చేసి భూమిని లాక్కుంటే ఊరుకునే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారులపై, ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రావిర్యాల గ్రామానికి చెందిన రైతులు. మహిళలు పెద్ద ఎత్తునపాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో బాలుడి కిడ్నాప్

నేరస్థులను గుర్తించి, సంఘటన జరిగిన 7 గంటలలోపు కనిపెట్టి, తల్లితండ్రులకు అప్పగించి పోలీసులు ప్రజలకు మరింత నమ్మకాన్ని కలిగించారు. పట్టుబడి చేసిన నేరస్థులను బుధవారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు.. ఈ నేరంలో ఎ1 గా నారాయణదాసు అరుణ, ఎ2గా జంతిక సుక్కమ్మ అలియాస్ పాలడుగు సుగుణమ్మ లుగా చేర్చి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. మిర్యాలగూడ మండలములోని, తుంగపాడు గ్రామానికి చెందిన బైరం అంజిబాబు భాగ్యలక్ష్మి దంపతులకు, సుమారు 20 నెలల వయస్సు గల సోమేశ్వర కుమార్ అనే కొడుకు కలడని, ప్రస్తుతం భాగ్యలక్ష్మి 8 నెలల గర్భవతిగా ఉండటంతో, ఆమెకు ఆరోగ్యము బాగా లేనందున, ఈ నెల 8న ఆమె భర్త, కుమారుడితో పాటు వారింటి పక్కన వుండే కుంచ%శీ% పార్వతమ్మతో కలిసి, నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలోని లేబర్ వార్డులో చేరింది.. అప్పటి నుండి ఆమె బాగోగులు ఆమెతో వచ్చిన కుంచం పార్వతమ్మ చూస్తుండగా, మంగళవారం మధ్యాహ్నం సుమారు 2 గంటల ప్రాంతంలో, ఆసుపత్రిలో ఉన్న ప్రసూతి విభాగం ముందు, బాలుని తల్లి, వారితో వచ్చిన పార్వతమ్మ చెట్టు క్రింద కూర్చుని బాలునితో కలిసి ఉండగా, అక్కడే వున్న ఇద్దరు గుర్తు తెలియని మహిళలు వారితో మాటలు కలిపి, మోసపూరితంగా పరిచయం పెంచుకొని బాలున్ని ఆడిస్తున్నట్లు నటిస్తూ, మీరిద్దరూ బోజనం చేసిరండి, మేము బాలున్ని చూసుకుంటామని నమ్మించగా, వారిద్దరు బోజనానికి వెళ్లడంతో, అదే ఆధునుగా బావించి ఇద్దరు గుర్తు తెలియని మహిళలు బాలున్ని కిడ్నాప్ చేసుకుని అక్కడి నుండి పారిపోయారు. వెంటనే నల్లగొండ టూటౌన్ పోలీసు స్టేషన్ లో బాలుని కుటుంబంతో పాటు, వెంట వచ్చిన కుంచం పార్వతమ్మ పిర్యాదు చేయగా, కిడ్నాప్ కేసు నమోధు చేసుకొని నాలుగు బృందాలుగా ఏర్పడి, 07 గంటల లోనే నేరస్థురాళ్ళను గుండాల మండలం, పెద్ద పడిశాల గ్రామంలో ఎ1 అయిన అరుణ తల్లి గారింటి వద్ధ పట్టుబడి చేసి,



బాలుడిని నల్లగొండ పోలీసులు సురక్షితంగా రక్షించారు.. విచారణలో భాగంగా నేరం చెయ్యడానికి గల కారణాలను తెలుసుకోగా, అరుణకు ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారని, ఆమె కొడుకు ఇటీవల ఒక సంవత్సరం క్రితం ఆత్మహత్య చేసుకుని చనిపోగా, ఆమె మగ పిల్లల మీద ప్రేమతో, ఏవిధంగా నైనా ఒక బాలున్ని తీసుకుని వచ్చి పెంచుకోవాలని దురాలోచనతో, ధమ్మాయిగూడలో తాను నివసిస్తున్న ఇంటి పక్కన గల మరో నేరస్థురాలు అయిన జంతిక సుక్కమ్మ అలియాస్ పాలడుగు సుగుణమ్మతో చెప్పగా, వారిద్దరు కలిసి నల్లగొండ బస్ స్టాండ్, ఆసుపత్రి ఏరియాలో చిన్న పిల్లలు వారి తల్లితండ్రులతో కలిసి ఉండి, వారి తల్లితండ్రులు లేని సమయాన్ని చూసి పిల్లవాడిని కిడ్నాప్ చేసి ఎవరికి తెలియకుండా, హైదరాబాద్ కు తీసుకు వెళ్లాలని నిర్ణయించుకొని ఈ కిడ్నాప్ చేసినట్లు పోలీసులు గుర్తించారు.. ఇట్టి కేసును నల్లగొండ డీఎస్పీ కె.శివరాంరెడ్డి అధ్వర్యంలో, చాకచక్యంగా వ్యవహరించి గంటల వ్యవధిలోనే చేధించిన, టూ టౌన్ సీఐ రాఘవ రావు, నార్కెట్పల్లి సిఐ నాగరాజు, నల్లగొండ టూటౌన్ ఎస్ఐ సైదులు, సతీష్ లు, భువనగిరి పట్టణ సిఐ రమేశ్, హెడ్ కానిస్టేబుల్ రాజు, కానిస్టేబుల్ సాగర్ల శంకర్, లావూరి బాలకోటి, జానకి రామ్, తిరుమలేష్ లను నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినంధించారు.

# దౌల్తాబాద్ లో "అమ్మమాట-అంగన్‌వాడి బాట" కార్యక్రమం




**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 11:** హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ గ్రామంలో అమ్మమాట-అంగన్‌వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్‌వాడిలో చేర్పించడం ఈ కార్యమం ముఖ్య ఉధ్యేశం అని ఐ సి డి ఎస్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ హైపర్‌వైజర్, ఎ ఎన్ ఎమ్ లు, వార్డు మెంబర్లు, పిల్లల తల్లులు పాల్గొన్నారు. అంగన్‌వాడిలో జరిగే ఉచిత ప్రీస్కూల్ కార్యక్రమాల గురించి తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సూపర్‌వైజర్ సంధ్యరాణి, సర్యూపరాణి, రాజ్యలక్ష్మి, టీచర్స్ ధనలక్ష్మి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# భూ సమస్యల శాశ్విత పరిష్కార లక్ష్యంగా భూభారతి రెవెన్యూ సదస్సులు :తాసిల్దార్

**కోదాడ జూన్ 11 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా రైతుల భూ సమస్యల శాశ్విత పరిష్కారం అవుతాయని కోదాడ తాసిల్దార్ వాజిద్ అలీ తొగర్రాయి దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరావు అన్నారు బుధవారం మండల పరిధిలోని తొగరాయ గ్రామంలో ప్రభుత్వ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల ఆవరణలో భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు భూ భారతి చట్టంలో ప్రభుత్వం అనేక వెసులుబాటు కల్పించిందని అన్నారు. భూమి సమస్యలు ఆర్డిఓ, తాసిల్దార్ సమక్షంలోనే పరిష్కారం అవుతాయని తెలిపారు. రైతుల సమస్యలను దరఖాస్తుల రూపంలో గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. కచ్చితంగా ప్రతి ఒక్కరు దరఖాస్తు ఇచ్చిన తర్వాత రిసిప్ట్ తీసుకోవాల్సిందిగా వారు కోరారు. రెవెన్యూ సదస్సులో రైతుల వద్ద నుండి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు రాజేష్ , జగదీష్ ,సీనియర్ అటెండర్ శశిధర్ కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు వేనేపల్లి నరసింహారావు, మాజీ సర్పంచ్ కన్నెబోయిన వెంకయ్య, వసంతరావు ,పిఎసిఎస్ డైరెక్టర్ గుండపునేని ప్రభాకర్ రావు, మాజీ డైరెక్టర్ గాయం శ్రీనివాస్ రెడ్డి, ఎం ఆర్ పిఎస్ రాష్ట్ర నాయకులు యలమర్తి రాము డీలర్ నాగేశ్వరరావు గ్రామ రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఐసిడిఎస్ సూపర్వైజర్ జానకి ఆధ్వర్యంలో ర్యాలీ...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్)** గొల్లపల్లి మండల తిరుమలాపూర్ గ్రామంలో "అమ్మ మాట - అంగన్వాడి బాట" కార్యక్రమాన్ని నిర్వహించారు మూడు సంవత్సరాల నిండిన పిల్లలని అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని మరియు అంగన్వాడీ కేంద్రంలో ఆటపాటలతోనే విద్య నేర్పిస్తారు మరియు ఇంగ్లీషులో విద్యాబోధన చేస్తారు,సూపర్వైజర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది, తల్లి బిడ్డల సంక్షేమం కోసం అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని ప్రభుత్వం సరఫరా చేస్తుంది వీటిని సద్వినియోగం చేసుకోవాలి తెలియజేయడం జరిగింది,పాల్గొన్నవారు, ఐసిడిఎస్ సూపర్వైజర్ జానకి,పంచాయతీ కార్యదర్శి విక్రమ్. హెల్త్ సిబ్బంది,వివో సభ్యులు అంగన్వాడీ టీచర్స్. లాల్ బి. లలిత. హరిత. ఆయాలు, పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం : డీఈఓ రమేష్ కుమార్

- ఈ విద్యా సంవత్సరం 230 రోజుల పనిదినాలు
- ప్రణాళికబద్ధంగా పాఠ్యాంశాలు అమలు చేయాలి





**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నేటి నుంచి పాఠశాలలు పున:ప్రారంభం కానున్నాయి. నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం పాఠశాలల్లో ఉండేలా చర్యలు తీసుకున్నాం. సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందించడం ద్వారా ఈ ఏడాది మెరుగైన ఫలితాలు సాధించడమే ధ్యేయమని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ కుమార్ తెలిపారు. గురువారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానుండటంతో అందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజు పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఆహ్లాదకర వాతావరణంలో అడుగుపెట్టేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు పరిశుభ్రంగా ఉండేలా, చక్కని వాతావరణం కల్పించేలా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలూ లేకుండా ఫర్నిచర్, తరగతి గదుల పరిశుభ్రత సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ నూతన విద్యా సంవత్సరం 2025-26 విద్యా సంవత్సరంలో విద్యా ప్రమాణాలు మెరుగుదలకు పాఠశాలల ప్రారంభం నుంచే చర్యలు తీసుకుంటున్నామని డిఇఓ స్పష్టం చేశారు. అందులో భాగంగానే గత నెలలోనే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులందరికీ రెండు విడతలుగా సబ్జెక్ట్ ఉపాధ్యాయులకు బోధనపై శిక్షణా తరగతులను పూర్తి చేసినట్లు తెలిపారు. పాఠశాలల ప్రారంభం నాటికి బోధనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు, మెలకువలు, సబ్జెక్టుల వారిగా వివరించేందుకు ఉపాధ్యాయులకు రెండు దశల్లో శిక్షణా తరగతులు చేపట్టామని తెలిపారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకు జూన్ 6వ తేదీ నుంచి గ్రామాల్లో బడిబాట ద్వారా ప్రచారం జరిగిందని, ఈ వారమంతా ఉపాధ్యాయులు ఆ పనిలో ఉంటారన్నారు. దీంతోపాటు అంగన్వాడీలో చదివిన పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించే ప్రక్రియ సాగుతోందని, ప్రభుత్వం విద్యార్థులకు అందించే సౌకర్యాలు, విద్యా బోధన గురించి వివరించి, గత ఏడాది కంటే ఎక్కువ మంది చేరేలా కృషి చేస్తున్నట్లు డిఈఓ తెలిపారు. ఈ ఏడాది విద్యా ప్రమాణాల మెరుగుదలతో పాటు మెరుగైన ఫలితాల సాధన కోసం విద్యా సంవత్సరం ఆరంభం నుంచే సబ్జెక్ట్ టీచర్లకు బాధ్యత అప్పగిస్తామని, పాఠ్యాంశాలు బోధించిన వెంటనే అదనపు స్టడీ అవర్స్ నిర్వహించడం, జరిగిన ప్రతి పాఠంపై పరీక్ష పెట్టడం వంటి ప్రణాళికలను అమలు చేసి పదో తరగతిలో కూడా గత ఏడాది కంటే మెరుగ్గా ఫలితాలు ఉండేలా కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తామని డీఈవో తెలిపారు. నూతన విద్యా సంవత్సరం అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఈ ఏడాదిలో విద్యార్థులకు మొత్తం 230 పనిదినాలుగా రాష్ట్ర విద్యాశాఖ ఖరారు చేశారని, పని దినాల్లో ప్రాథమిక పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 వరకు కొనసాగుతాయని, ఇక ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఉదయం 9 నుంచి సాయంత్రం 4:15 గంటల వరకు నడవనున్నట్లు డిఇఓ పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి రోజు కనీసం 90 శాతం విద్యార్థులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఇక పదో తరగతి విద్యార్థులకు 2026 జనవరి 10లోగా సిలబస్‌ను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 1 నుంచి 9 తరగతుల విద్యార్థులకు సిలబస్‌ను ఫిబ్రవరి 28లోగా పూర్తి చేసి , పాఠశాలల్లో ప్రతి రోజు 5 నిమిషాలు యోగా, ధ్యానం చేయించాలని డిఇఓ రమేష్ కుమార్ ప్రధానోపాధ్యాయులకు సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఈ విద్యా సంవత్సరం పదో తరగతి చదివే విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు 2026 మార్చిలో జరగనున్నాయని,ప్రతి రోజు 30 నిమిషాలపాటు విద్యార్థుల చేత చదివించేలా ప్రతి పాఠశాల స్థాయిలో అకాడమిక్ క్యాలెండర్ షెడ్యూల్‌ను రూపొందించి, ఆగస్టు మొదటి లేదా రెండో వారంలో పాఠశాల స్థాయిలో ఆటల పోటీలు, ఆగస్టు మూడో వారంలో జోనల్ టోర్నమెంట్స్ నిర్వహించి జిల్లా సెలక్షన్స్ పూర్తి చేయాలని, ప్రతి నెలా మూడో శనివారం తల్లిదండ్రుల సమావేశాలు అమలు చేయాలని, రోజుకు 30 నిమిషాలపాటు పాఠ్యపుస్తకాలు, స్టోరీబుక్స్, దినపత్రికలు, మ్యాగ్జిన్లు వంటి వాటిని విద్యార్థుల చేత చదివించాలని డిఇఓ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుంది

- జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించిన ఉపాధ్యాయులు
- మండల విద్యాధికారి గోలి శ్రీనివాస్







**సంస్థాన్ నారాయణపుర్, జూన్ 11( క్రైమ్ మిర్రర్):** పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మండల విద్యాధికారి గోలి శ్రీనివాస్ అన్నారు.జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని మండల కేంద్రంలో నిర్వహించారు. ఇందులో భాగంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలు చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ గోలి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించి ప్రతిష్టాత్మకంగా విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ నారాయణపురం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రేగట్టె రమాదేవి, ప్రధానోపాధ్యాయులు జి మాధవరెడ్డి, సంధ్యారాణి, పాఠశాల ఉపాధ్యాయులు, రిటైర్డ్ టీచర్ యాదయ్య, ఎమ్మార్పీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కుసుమ జగదీష్ సేవలు చిరస్మరణీయం

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** తెలంగాణ ఉద్యమంలో కుసుమ జగదీష్ తనదైన పాత్రను పోషించి టీఆర్ఎస్ పార్టీని ములుగు నియోజకవర్గంలో బలోపేతం చేయటంలో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు రాజమల్ల సుకుమార్ అన్నారు. మండలంలోని అఖినేపల్లి మల్లారం గ్రామంలో బుధవారం కుసుమ జగదీష్ ధ్వితీయ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సుకుమార్ మాట్లాడుతూ కుసుమ జగదీష్ ఆకస్మిక మరణం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు తీరనిలోటని,ములుగు నియోజకవర్గ తొలి జడ్పీ చైర్మన్ గా ప్రజల గుండెల్లో చిరకాలం చెరగని ముద్ర వేశారని ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రూప భద్రయ్య,సీనియర్ నాయకులు దులగొండ సాంబశివరావు, చిట్టూరి రామకృష్ణ,జక్క రాజేంద్రం,బొగ్గుల రాంబాబు, చెట్టిపల్లి రాము, డబ్బులు నాగేశ్వరరావు, కొంబత్తిని బాబురావు, సిద్ధి రామారావు, బిలపాటి రాజు పాల్గొన్నారు.

## సాంబరాజు రవి సేవలు మరువలేనివి? గోపి రజక

- రవి లేకపోవడం రజక సంఘాలకు తీరని లోటు - ఓరుగంటి వెంకటయ్య
- కీఎశేప సాంబరాజు రవి ద్వితీయ వర్ధంతి నివాళి

**హైదరాబాద్, జూన్ 11(క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ నల్లకుంట శతాబ్ది భవనంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొమ్మరాజు కృష్ణ అధ్వర్యంలో బుధవారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి (టిఆర్ఆర్ఎస్ ) మాజీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కీఎశే ఎ డాక్టర్ సాంబరాజు రవి ద్వితీయ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. భౌతికంగా వారు మా మధ్యన లేకున్నా రజక జాతికి చేసిన సేవలు చిరస్మరణీయం.వారు మా మధ్య లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. సాంబరాజు రవి మరణించి రెండు సంవత్సరాలైన వారి జ్ఞాపకాలు అలాగే ఉన్నాయని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బడుగు బలహీన వర్గాల ఐక్యవేదిక అధ్యక్షులు ఎరుకల మహేందర్ గౌడ్,తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర కోశాధికారి ఓరుగంటి వెంకటయ్య,రాష్ట్ర కళామండలి ప్రధాన కార్యదర్శి యామంకి యుగేంధర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బాసరాజుల యాదగిరి, టిఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతూరి రవి , హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు మాచెర్ల అర్జున్,రజక సీనియర్ నాయకులు కొత్ర సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ, ఎస్టీ ల అభ్యున్నతికి కృషి చేస్తా..

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ఎస్సీ ఎస్టీల అభ్యున్నతి కోసం ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు అందజేస్తానని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్ లో జిల్లా కలెక్టర్ భదావత్ సంతోష్, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సంయుక్తంగా ఏర్పాటు చేసిన అన్ని శాఖలకు సంబంధించిన రివ్యూ మీటింగ్ లో జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ లకు సంబంధించిన కేసుల పురోగతిపై చర్చించి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ లకు అందిస్తున్న పథకాలు వారికి సక్రమంగా అందించాలని అలాగే ప్రభుత్వ ఉద్యోగుల ప్రమోషన్లకు సంబంధించి రిజర్వేషన్ అమలు చేయాలని కమిషన్ కు సూచనలు చేశారు. అనంతరం ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, కలెక్టర్ భదావత్ సంతోష్ ను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లెల్ల దేవాలయ చైర్మన్ రవిగౌడ్, నాయకులు భాస్కర్, చంద్రకాంత్, సురేష్, మహేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా విక్రయిస్తే కఠిన చర్యలు

ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ప్రభుత్వ నిషేధిత నాటు సారా విగ్రహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డి హెచ్చరించారు. కల్వకుర్తి సర్కిల్ పరిధిలోని చారకొండ, గోకారం, కమాల్ పూర్ గ్రామాల్లో బుధవారం నాటు సారా తయారీ కేంద్రాలపై మహబూబ్ నగర్ ఎన్ఫోర్స్మెంట్, కల్వకుర్తి ఎక్సైజ్ టీమ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. సారా అమ్ముతున్న వారిపై దాడులు చేసి 400 లీటర్ల బెల్లం పానకం,10 లీటర్ల నాటు సారాను ధ్వంసం చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. చారకొండ మండలంలో కొంతమంది గీత కార్మికులు సారా తయారీకి పాల్పడుతున్నట్లు నమ్మదగిన సమాచారం ఉందని, దాడులు నిర్వహించినప్పుడు దొరికితే ఆ గీత కార్మికుల లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. దాడులలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్సై నాగరాజు, సిబ్బంది దుద్యా, మహేష్, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు కనీస సౌకర్యాలను అందించటమే పోలీసుల లక్ష్యం.

ఎస్పీ రోహిత్ రాజు

పోలీసుల ఆధ్వర్యంలో మినీ రైస్ మిల్లుల అందజేత.





**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 11 :** జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారికి కనీస సౌకర్యాలను అందజేయటమే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత సరిహద్దు గ్రామాలైన 20 గ్రామాలకు మినీ రైస్ మిల్లులను అందజేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు.రాళ్లపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ లు పాల్గొన్నారు. సుమారుగా 50 లక్షల రూపాయల వ్యయంతో 20 గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మినీ రైస్ మిల్లులను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. మినీ రైస్ మిల్లు కొరకు ఏర్పాటు చేసిన షెడ్డుతో కలిపి ఒక్కో యూనిట్ విలువ 2,50,000/-రూపాయల ఖర్చుతో 20 గ్రామాలలో 20 యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. రాళ్లపురం గ్రామంలో చర్ల పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ నిషేధిత మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు విద్య, వైద్యం, రవాణా వంటి కనీస సౌకర్యాలతో పాటు మౌళిక సదుపాయాలను కూడా అందించటమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు. తమ తమ గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న పోలీసు వారి దృష్టికి తీసుకురావాలని, అట్టి సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి కృషి చేస్తామని తెలిపారు. ఏజెన్సీ గ్రామాలలోని యువత అన్ని రంగాల్లో ముందుండాలని తెలిపారు. రాళ్లపురం గ్రామం నుండి జాతీయ స్థాయిలో సెయిలింగ్ క్రీడలో పాల్గొన్న ఆదమయ్యను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. అనంతరం అదమయ్యను ఎస్పీ గ్రామస్తుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. నిషేధిత మావోయిస్టు పార్టీ నాయకులు తమ ఉనికిని చాటుకోవడానికే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, అలాంటి అసాంఘిక శక్తులకు ఎవరూ సహకరించకూడదని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం తరపున పోలీసు శాఖ ఆదివాసి ప్రజలకు అందిస్తున్న అభివృద్ధిని, లొంగిపోయిన మావోయిస్టులకు కల్పిస్తున్న పునరావాస సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని మావోయిస్టు పార్టీలో పనిచేసే సభ్యులు జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు. రాళ్లపురం గ్రామం నుండి నిషేధిత మావోయిస్టు పార్టీలో పని చేస్తున్న పొడియం లక్ష్మి కుటుంబాన్ని సందర్శించి, ఆమె కుటుంబ సభ్యులకు దుస్తులను అందజేశారు. ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన మినీ రైస్ మిల్లును ప్రారంభించి, అట్టి మిషన్ పని చేసే విధానాన్ని ఎస్పీ పరిశీలించారు. ఈ సమావేశంలో పాల్గొన్న గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చర్ల మండల పరిధిలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో చర్ల సీఐ రాజు వర్మ, ఎస్పై ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో నుండి తొలగించాలనే కాంగ్రెస్ పార్టీ కుట్ర

కమీషన్ ముందుకు కేసిఆర్ ను హాజరుపర్చడం..!

**సంస్థాన్ నారాయణపూర్, జూన్ 11(క్రైమ్ మిర్రర్):** కేసిఆర్ అంటే అభివృద్ధి,అభివృద్ధి అంటే కేసిఆర్.కేసిఆర్ త్యాగం లేకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఊహించడం కూడా కష్టమే.ప్రత్యేక తెలంగాణాను సాధించిన కేసిఆర్ తెలంగాణ అభివృద్ధికి కీలకమైన పలు ప్రాజెక్టులు చేపట్టారు.అందులో ముఖ్యమైన ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్ట్.గోదావరి నదిపై నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు భారతదేశంలోనే అతిపెద్ద ఎత్తిపోతల ప్రాజెక్ట్.ఇది తెలంగాణలో సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రైతులకు ఒక వరంగా కేసిఆర్ నిర్మించి తెలంగాణ ప్రజల హృదయాలను గెలుచుకున్నాడు.స్వతంత్ర భారతదేశంలో కేవలం నాలుగు సంవత్సరాల కాలంలోనే లక్షల ఎకరాలకు నీరు అందించే ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తిచేసిన చరిత్ర మన కేసిఆర్ ది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు అరిగోస ఎల్లబోసారు.ప్రత్యేక తెలంగాణ ఏర్పడక ముందు ప్రజలు అన్ని రంగాలలో వెనుకబడిపోయారు.గతంలో బీడు బారిన భూములు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మాగాణి భూములుగా మారినాయి అంటే అది కేవలం కేసిఆర్ త్యాగం వలననే అనే విషయం తెలంగాణ ప్రజలకు తెలియని విషయం కాదు.కేసిఆర్ గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తే నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పరిపాలన చేయడం చేతకాగ కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలు జరిగాయని జస్టిస్ పిసి ఘోష్ ఆధ్వర్యంలో ఒక కమీషన్ వేసి ఆ కమీషన్ వద్దకు కేసిఆర్ ని హాజరు కావాలని చెప్పడం యావత్తూ తెలంగాణ



సమాజం జీర్ణించుకోలేని విషయం. తెలంగాణ ప్రజల గుండెలలో ,తెలంగాణ ప్రజల మనసులలో నుండి కేసిఆర్ ను తొలగించి వేయాలనే కాంగ్రెస్ పార్టీ కుట్ర తప్ప మరొకటి కాదు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలు దైవంగా భావించే కేసిఆర్ ని కమీషన్ ముందు హాజరు పర్చగలరు కానీ కేసిఆర్ కు ప్రజల గుండెల్లో ఉన్న ప్రేమను మాత్రం ఎన్నటికి తొలగించలేరు.ఒక అబద్ధాన్ని వెయ్యిసార్లు చెప్పినంత మాత్రనా అబద్ధం ఎప్పటికీ నిజం కాదు అనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ తెలుసుకుంటే మంచిది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నర్రి నరసింహ, మాజీ ఎంపీటీసీ గడ్డం పెంటయ్య, గ్రామశాఖ అధ్యక్షులు సిలివేరు బిక్షం,టిఆర్ఎస్వి మునుగోడు నాయకులు కద్దాల కృష్ణ, టిఆర్ఎస్ మునుగోడు నియోజకవర్గ నాయకులు రాచకొండ గిరి తదితరులు పాల్గొన్నారు.

# పంజాబ్ నేషనల్ బ్యాంకు తో కోటి 25 లక్షల రూపాయల ప్రమాద బీమా ఒప్పందం ఒక చారిత్రక ఘట్టం

- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్
- తొలిసారిగా సింగరేణి ఉద్యోగులకు అతి పెద్ద శాలరీ అకౌంట్ ప్యాకేజ్ అమలు.
- పంజాబ్ నేషనల్ బ్యాంక్ సీఈఓ అండ్ ఎండీ అశోక్ చంద్ర
- నేటి నుంచి అమలులోకి రానున్న ప్రమాద బీమా పథకం

**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 11 :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనల మేరకు కార్మిక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఇప్పటికే కోటి రూపాయలు ప్రమాద బీమా పథకం అమలు చేస్తుండగా.. సంక్షేమ ప్రయోజనాన్ని మరింత పెంచుతూ పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా సింగరేణి సంస్థ బుధవారం నాడు కుదుర్చుకున్న కోటి 25 లక్షల రూపాయల ప్రమాద బీమా పథకం ఒక చారిత్రక ఘట్టమని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు.బుధవారం హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో పంజాబ్ నేషనల్ బ్యాంకుతో ఈ ఒప్పందం కుదిరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రమాదవశాత్తు కార్మికులు మృతి చెందినప్పుడు కంపెనీ ఇస్తున్న సహాయం కొంత ఉన్నప్పటికీ వారి కుటుంబాలకు మరింత ఆర్థిక భరోసా కల్పించాలన్న ఉద్దేశంతో బ్యాంకులతో మాట్లాడి ఈ తరహా ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అమలవుతున్న పథకాల వల్ల కార్మికుల కుటుంబాలకు గట్టి ఆర్థిక భరోసా లభించిందని అన్నారు.పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారు కూడా మిగిలిన బ్యాంకుల అన్నిటికన్నా ఎక్కువగా కోటి 25 లక్షల రూపాయల బీమా పథకాన్ని అమలు చేయడానికి ముందుకు రావడం, అలాగే సాధారణ మరణం సంభవించిన వారికి 10 లక్షల రూపాయల టర్మ్ ఇన్సూరెన్స్ ను కూడా పంజాబ్ నేషనల్ బ్యాంక్ అమలు చేయడం ఎంతో సంతోషకరమన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా సింగరేణి పొరుగు సేవల ఉద్యోగుల కోసం 40 లక్షల రూపాయల ప్రమాద బీమా ఒప్పందాన్ని కూడా అమలు చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. సింగరేణి సంస్థ



తన వ్యాపార విస్తరణ చర్యలను పెద్ద ఎత్తున చేపడుతోందని సోలార్ విద్యుత్తు, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎలక్ట్రిసిటీ తదితర రంగాలలోకి ప్రవేశిస్తుందనీ, ఈ నేపథ్యంలో బ్యాంకులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ముందుకు పోతుందని పేర్కొన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ సీఈవో అండ్ ఎండీ అశోక్ చంద్ర మాట్లాడుతూ సింగరేణి సంస్థతో తాము కుదుర్చుకున్న ఈ ఒప్పందం ఇతరులకు కూడా ఆదర్శప్రాయమని అన్నారు. ఈ పథకం నేటి నుండి సింగరేణి ఉద్యోగులకు అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ తరహా ఒప్పందాలను ఇతర శాఖలకు కూడా విస్తరించనున్నమని తెలియజేశారు. సింగరేణి వ్యాపార విస్తరణ ప్రాజెక్ట్ లకు తమ తరపున పూర్తి సహకారం అందిస్తామని, సింగరేణితో కలిసి ముందడుగు వేయడం ఎంతో సంతోషకరమని ఆయన పేర్కొన్నారు.





## అంగన్వాడీలు పసిపిల్లలకు అమ్మ ఒడి వంటిది

- సూపర్వైజర్ చంద్రకళ

**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 11:** మూడేళ్లు నిండిన పసిపిల్లలకు అంగన్వాడీ కేంద్రాలు అమ్మ ఒడిలా పనిచేస్తున్నాయని సూపర్వైజర్ చంద్రకళ అన్నారు. అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం భద్రాచలం పట్టణమ్ లోని జగదీష్ కాలనీ 1, ఆదర్శ నగర్, ఎన్ టీ ఆర్ కాలనీ అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించినటువంటి కార్యక్రమంలో వారు పాల్గొని ఇంటింటి కి వెళ్లి మూడేళ్ల పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు ప్రభుత్వం అందజేసి సదుపాయాలు సౌకర్యాలు ఆహారం ఆరోగ్యం ప్రాథమిక విద్య అంశాలను వివరించారు. అలాగే దుమ్ముగూడెం ప్రాజెక్ట్ శాంతి నగర్ శాంతి నగర్ కాలనీ లో కూడా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు జ్యోతి, ప్రమీల, పద్మ, ఝాన్సీ మేరీ, విశాలి స్థానికులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసిన బండి రమేష్

**కూకట్ పల్లి, జూన్ 11 (క్రైమ్ మిర్రర్) :** టిపిసిసి ఉపాధ్యక్షులుగా నియమితులైన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకుని, పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని కష్టపడి పనిచేసి పార్టీని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు రమేష్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి, కూకట్ పల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, శివ చౌదరి, రమణ తదితరులు ఉన్నారు.



## గణేష్ నగర్ లో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి

- అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, జూన్ 11 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గణేష్ నగర్ కాలనీలో మంజీర వాటర్ ప్రెజర్ తక్కువరావడంతో త్రాగు నీటి సమస్యతో ఇబ్బందిపడుతున్నామని కాలనీ లోని మహిళలు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయానికి వచ్చి వారి సమస్యను కార్పొరేటర్ దృష్టికి తీసుకు వచ్చారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి గణేష్ నగర్ లో త్రాగు నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల మండలి వారు కాలనీకి వచ్చి సమస్యను పరిశీలించి ప్రెజర్ ఎక్కువ వచ్చేలా చేస్తారని కాలనీ వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, గణేష్ నగర్ కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల వేలం కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయం.... మాధవరం కాంతారావు

- కూకట్పల్లి బిజెపి నేతల అరెస్ట్.. హైటెన్షన్ వాతావరణం

**కూకట్ పల్లి, జూన్ 11 (క్రైమ్ మిర్రర్) :** పేదలకు చెందాల్సిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు భూములను వేలం పాట పేరుతో అన్యాక్రాంతం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తున్న కూకట్ పల్లి బిజెపి నాయకులను బుధవారం పోలీసులు అరెస్టు చేసి కేపిహెచ్బి స్టేషన్ కు తరలించారు. కాగా విషయం తెలుసుకున్న కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు అరెస్టైన పార్టీ శ్రేణులకు కలిసి పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పేదలకు చెందాల్సిన ప్రభుత్వ స్థలాలను వేలం పేరుతో కాంగ్రెస్ పార్టీ వ్యాపారం చేస్తుందని ఆరోపించారు. ఎన్నికల్లో 420 హామీలను అమలు చేసేందుకు ఇలాంటి నీచ స్థితికి దిగిజారధ రేవంత్ సర్కార్ ను ప్రశ్నించేందుకు శాంతియుత నిరసన తెలుపుతున్న బిజెపి శ్రేణులను దౌర్జన్యంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండిస్తూ.. ప్రభుత్వ భూములను ఇందిరమ్మ ఇండ్లకు గానీ, కాలనీ ప్రజల సౌకర్యార్థం పార్క్ గా తీర్చిదిద్దాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మధు గౌడ్, బాలాజీ నగర్ 115 డివిజన్ అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్, నాయకులు గోపి, గురుప్రసాద్, తోట రమేష్, వెంకటరమణ, సత్యనారాయణ, రాములు, అనీల్, అనూష్, రేవతి, రేణుక, కార్యకర్తలు ఉన్నారు.



# గుండెబోయిన వేణు యాదవ్ ను సన్మానం చేసిన చౌటుప్పల్ యాదవ సంఘ నాయకులు

**యాదాద్రి భువనగిరి, జూన్ 11( క్రైమ్ మిర్రర్ ):** భారతీయ జనతా పార్టీ మున్సిపల్ నూతన కార్యవర్గం విస్తరణలో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లికి చెందిన గుండెబోయిన వేణు యాదవ్ ను నియమించడం పట్ల హర్షం వ్యక్తపరుస్తూ బుధవారం అఖిల భారత యాదవ మహాసభ చౌటుప్పల్ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ యాదవ్ అధ్యక్షతన వారిని సన్మానం చేశారూ. ఈ సందర్భంగా చినుకని మల్లేష్ యాదవ్ మాట్లాడుతు..యాదవులు అన్ని రంగాలలో ఎదగాలని ఆకాంక్షిచారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాఅధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్, నల్ల పర్వతాలు యాదవ్, ఆవుల ఏసు యాదవ్, గంగనబోయిన వెంకటేష్ యాదవ్, మార్గం నర్సింహా యాదవ్, నల్ల గణేష్ యాదవ్,గజ్జి పాండు యాదవ్, మార్గం వెంకటేష్ యాదవ్,మార్గం స్వామి యాదవ్,ఆవుల ఇస్తారీ, ఎర్రసాని విజయ్ కుమార్ యాదవ్, ఆవుల రాజు యాదవ్,మెండే మల్లేశం యాదవ్, మెండే బుచ్చయ్య యాదవ్, ముక్కెర్ల రాజు యాదవ్, యముడాల సాయికృష్ణ యాదవ్,కడారి ఐలయ్య యాదవ్, ఎర్రగోని మల్లేష్ యాదవ్,గుండెబోయిన రమేష్ యాదవ్, చినుకని శివప్రసాద్ యాదవ్, చినుకని యువరాజు యాదవ్,గుండెబోయిన సత్యనారాయణ యాదవ్, జాల అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# శెట్టిబలిజ కులాన్ని బీసీల జాబితాలో చేర్చుకోవాలి

**పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**

**కూకట్ పల్లి, జూన్ 11 (క్రైమ్ మిర్రర్) :** పది సంవత్సరాలుగా రిజర్వేషన్లు, ప్రభుత్వ ఉద్యోగాలలో రాయితీ లు కోల్పోయి ఇబ్బందులు పడుతున్న శెట్టిబలిజ కులస్తులకు మద్దతు ఇస్తున్నామని శేరిలింగంపల్లి శాసనసభ్యుడు ఆరేకపూడి గాంధీ అన్నారు. శెట్టిబలిజ కులాన్ని బీసీల్లో చేర్చాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ తులసి వనం దగ్గర నుంచి బీసీ కమిషన్ కు విన్నవించుకోవడానికి ర్యాలీగా వెళుతున్న శెట్టి బలిజ కులస్తులకు ఆయన, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, రావుల శేషగిరిరావు తో కలిసి ర్యాలీలో పాల్గొని మద్దతునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ 27 కులాలను బీసీ జాబితా నుంచి తొలగించిన సమయం నుంచి అప్పటి ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇచ్చినప్పటికీ బీసీ జాబితాలో చేర్చలేదని ఇప్పుటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు బీసీ కమిషన్ వినతిపత్రం తీసుకొని బీసీ జాబితాలో చేర్చుకునే అవకాశం ఉందన్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రజల తరఫున మేము వారికి అండగా ఉండి న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిసియు సేన జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పెచ్చెట్టి మురళీ, రామకృష్ణారెడ్డి, వై ఎఫ్ సి ఏ రక్షణ సమితి అధ్యక్షులు చెల్లుబోయిన ఏసుబాబు, గాజులరామారం శెట్టిబలిజ సంఘ అధ్యక్షులు రాయుడు, గణపతి, కొండాపూర్ శెట్టిబలిజ సంఘ అధ్యక్షులు చెల్లుబోయిన హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



# కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి బలం, బలగం బండి రమేష్

**ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి**

**బాలానగర్, జూన్ 11 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షునిగా నియమితులైన పేద మధ్యతరగతి, బడుగు, బలహీన శ్రామిక వర్గాల ఆశాజ్యోతి బండి రమేష్ ను వారి నివాసంలో ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడే తత్వం ఉన్న బండి రమేష్ కు ఉపాధ్యక్షుడుగా నియమించడం హర్షణీయం అన్నారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేవిధంగా ఆయన కృషి చేస్తారని తనకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అద్యక్షుడు బందీగా బాలనర్సింహా, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, బాలానగర్ డివిజన్ ఉపాధ్యక్షులు మాదరి శ్రీనివాస్, ముప్పురి బాలరాజు, ఎస్కే వాహజ్ తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ మాట అంగన్వాడి బాట

**పౌష్టికాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించిన సూపర్వైజర్ ఎల్ మాధవి**



**కూకట్ పల్లి, జూన్ 11 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోగల పాపిరెడ్డి నగర్ అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగా మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లల అడ్మిషన్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అంగన్వాడీ ప్రాముఖ్యత కేంద్రంలో జరిగే ఆక్టివిటీస్, అంగన్వాడీలో లభించే పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యతను గర్భిణీలకు, బాలింతలకు అంగన్వాడీ పిల్లల తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపర్వైజర్ ఎల్ మాధవి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శకుంతల, రజిని, విద్యారాణి, దస్తగిరమ్మ, హెల్పర్ సునీత, తల్లులు, పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.


# శెట్టిబలిజ కులాన్ని బీసీల జాబితాలో చేర్చుకోవాలి

**పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**





**కూకట్ పల్లి, జూన్ 11 (క్రైమ్ మిర్రర్) :** పది సంవత్సరాలుగా రిజర్వేషన్లు, ప్రభుత్వ ఉద్యోగాలలో రాయితీ లు కోల్పోయి ఇబ్బందులు పడుతున్న శెట్టిబలిజ కులస్తులకు మద్దతు ఇస్తున్నామని శేరిలింగంపల్లి శాసనసభ్యుడు ఆరేకపూడి గాంధీ అన్నారు. శెట్టిబలిజ కులాన్ని బీసీల్లో చేర్చాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ తులసి వనం దగ్గర నుంచి బీసీ కమిషన్ కు విన్నవించుకోవడానికి ర్యాలీగా వెళుతున్న శెట్టి బలిజ కులస్తులకు ఆయన, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, రావుల శేషగిరిరావు తో కలిసి ర్యాలీలో పాల్గొని మద్దతునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ 27 కులాలను బీసీ జాబితా నుంచి తొలగించిన సమయం నుంచి అప్పటి ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇచ్చినప్పటికీ బీసీ జాబితాలో చేర్చలేదని ఇప్పుటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు బీసీ కమిషన్ వినతిపత్రం తీసుకొని బీసీ జాబితాలో చేర్చుకునే అవకాశం ఉందన్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రజల తరఫున మేము వారికి అండగా ఉండి న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిసియు సేన జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పెచ్చెట్టి మురళీ, రామకృష్ణారెడ్డి, వై ఎఫ్ సి ఏ రక్షణ సమితి అధ్యక్షులు చెల్లుబోయిన ఏసుబాబు, గాజులరామారం శెట్టిబలిజ సంఘ అధ్యక్షులు రాయుడు, గణపతి, కొండాపూర్ శెట్టిబలిజ సంఘ అధ్యక్షులు చెల్లుబోయిన హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి బలం, బలగం బండి రమేష్

**ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి**

**బాలానగర్, జూన్ 11 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షునిగా నియమితులైన పేద మధ్యతరగతి, బడుగు, బలహీన శ్రామిక వర్గాల ఆశాజ్యోతి బండి రమేష్ ను వారి నివాసంలో ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడే తత్వం ఉన్న బండి రమేష్ కు ఉపాధ్యక్షుడుగా నియమించడం హర్షణీయం అన్నారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేవిధంగా ఆయన కృషి చేస్తారని తనకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అద్యక్షుడు బందీగా బాలనర్సింహా, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, బాలానగర్ డివిజన్ ఉపాధ్యక్షులు మాదరి శ్రీనివాస్, ముప్పురి బాలరాజు, ఎస్కే వాహజ్ తదితరులు పాల్గొన్నారు.




## ముగిసిన రెవెన్యూ సదస్సులు



మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):- బుధవారం రోజుతో మండల వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు ముగిసాయని, తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ అన్నారు.. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన విధానాలకు అనుకూలంగా, మండల పరిధిలోని ఆయా గ్రామాల నందు, విడతల వారిగా అన్ని గ్రామాల నందు రెవెన్యూ సదస్సులు పూర్తి చేసామన్నారు. ఈ సదస్సుల్లో భూమి పట్టాదారులకు ఉన్న సమస్యలు నేరుగా తెలుసుకొని, వారి నుండి దరఖాస్తులను స్వీకరించామని, ఉన్నత అధికారుల ఉత్తర్వుల మేరకు త్వరలోనే ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోనున్నామన్నారు. మండల వ్యాప్తంగా పలు రకాల సమస్యలతో మొత్తం 1158 దరఖాస్తులు వచ్చాయని వివరించారు.. చివరి రోజున మర్రిగూడ, వెంకెపల్లి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించామని అన్నారు..

## మండలంలో 1648 దరఖాస్తులు



నూతనకల్ (క్రైమ్ మిర్రర్): నూతనకల్ మండల వ్యాప్తంగా ఈనెల 3 నుండి 11వ తేదీ వరకు రెవిన్యూ అధికారులు రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తాహాసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ 3 నుండి 11వ తేదీ వరకు జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై రైతుల నుండి 1648 దరఖాస్తులు అందాయని తెలిపారు. రైతులు చేసుకున్న ప్రతి దరఖాస్తును ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

## కెసిఆర్ కు మద్దతుగా తరలిన మీర్పేట్ బిఆర్ఎస్ నాయకులు

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్): హైదరాబాద్ లోని బి.ఆర్.కే భవన్ లో కాళేశ్వరం కమీషన్ పేరుతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణను ధైర్యంగా ఎదుర్కొన్న తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బి.ఆర్.యస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కి మద్దతుగా అక్కడికి వెళ్ళి వారికి సంఘీభావం తెలియజేసిన మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం శానసభ్యురాలు పట్లోల్ల సబితా ఇంద్రారెడ్డితో కలిసి పాల్గొన్న మీర్ పేట్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి మాజీ కార్పొరేటర్ అర్కల భూపాల్ రెడ్డి, సిద్ధాల లావణ్య బీరప్ప, శ్రీను నాయక్, దిండు భూపేష్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు సునీత బాల్ రాజ్, నాయకులు జగాల్ రెడ్డి, పవన్, యాదగిరి, చారి, మాజీ కో ఆప్షన్ సభ్యులు యం.ఏ రజాక్, యువజన విభాగం నాయకులు షేర్ రమణ్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో టికెట్ల కేటాయింపుల్లో సామాజిక న్యాయం పాటిస్తాం

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్): పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులు, వచ్చే ఎన్నికల్లో టికెట్ల కేటాయింపులో కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి సామాజిక న్యాయం పాటించేందుకు కసరత్తు చేస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. బ్లాక్ కాంగ్రెస్ - 2 (ఆర్కేపురం, సరూర్నగర్ డివిజన్లు - బడంగ్ పేట, మీర్పేట్ కార్పొరేషన్లు) సమావేశం సరూర్నగర్ అశోక ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారి మాట్లాడుతూ కులగణన ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రిజర్వేషన్లు, సీట్ల కేటాయింపు ఉంటుందని, మీ నాయకుడిని మీరే ఎన్నుకోండి అనే రాహుల్ గాంధీ సిద్ధాంతంతో రాష్ట్ర నాయకులను అబ్జర్వర్స్ గా పెట్టి గ్రామస్థాయికి పంపుతున్నారని కేఎల్ఆర్ చెప్పారు. అనంతరం అబ్జర్వర్స్ శివసేనారెడ్డి, థారసింగ్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేసే నాయకులకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని, మహేశ్వరం



నియోజకవర్గ కాంగ్రెస్ నేతల అభిప్రాయాలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. అనంతరం డివిజన్ల వారీగా విడివిడిగా భేటీ అయ్యారు. ఈకార్యక్రమంలో సరూర్నగర్ డివిజన్ అధ్యక్షులుగా బోయిని శంకర్ యాదవ్, ఆర్కేపురం డివిజన్ అధ్యక్షులుగా పున్నా గణేష్ నేతలు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది.

# మన ఆలోచన సాధన సమితి (మాస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన - గోద మల్లికార్జున్ గౌడ్

చౌటుప్పల్, జూన్ 11(క్రైమ్ మిర్రర్) : మన ఆలోచన సాధన సమితి మాస్ వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో నూతన రాష్ట్ర కమిటీని బుధవారం రోజున ఏర్పాటు చేశారు. ఈ యొక్క కమిటీలో మునుగోడ నియోజకవర్గం, చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి గ్రామానికి చెందిన గోదా మల్లికార్జున్ గౌడ్ ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ ఎన్నికకు సహకరించిన పెద్దలకు గడ్డం నర్సింహా గౌడ్, దొంత ఆనందం, పూస నర్సింహా బెస్త కి ధన్యవాదాలు తెలుపుతూ గోద మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ



రాష్ట్ర కమిటీ లో కీలకమైన బాధ్యతను అప్పగించినందుకు (మాస్) అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు కి కృతజ్ఞతలు తెలుపుతూ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశమైనటువంటి అన్ని రంగాలలో రాజకీయ, ఆర్థిక, సామాజికంగా వెనుకబడి గ్రామాలలో ఉన్న బీసీలను, కుల వృత్తులు చేసుకునే వారిని రాజకీయపార్టీలకు అతీతంగా బీసీలను చైతన్య పరచడమే ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం.ఈ సంస్థ నియమ నిబంధనలకు లోబడి, బీసీల ఐక్యతకు నా వంతు కృషి చేస్తానని తెలపడం జరిగింది .

# కాలనీ సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించిన బీజెపి నేత

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్): బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మల్లాపూర్ ఆర్సిఐ ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న సీఎన్ రెడ్డి నగర్ కాలనీలో గత మూడు నెలలుగా చెత్తను మున్సిపల్ సిబ్బంది సేకరించడం లేదని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోకవడంతో కాలనీ వాసులు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజెపి బడంగ్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డినీ కాలనీ వాసులు ఆశ్రయించగా అక్కడున్న సమస్యను తెలుసుకొని బడంగ్ పేట్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన కమిషనర్ వెంటనే మున్సిపల్ సిబ్బంది ని అక్కడికి పంపించి చెత్తను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇక్కడ నివసిస్తున్న ఒక వర్గం పారిశుద్ధ కార్మికులపై దాడికి పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మూడు నెలలుగా మున్సిపల్ సిబ్బంది చెత్తను సేకరించకపోవడం దారుణమని, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో వందరోజుల యాక్షన్ ప్లాన్ లో పారిశుద్ధ సమస్యలు కనపడటం లేదంటు, బడంగ్ పేట్ శానిటేషన్ అధికారులు కాలనీలో పారిశుద్ధ సమస్యల పై దృష్టి సారించాలని సూచిస్తూ ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకూడదని సూచించారు. భవిష్యత్తులో కూడా ప్రజల సమస్యలకు అండగా బిజెపి ఉంటుందని రామకృష్ణా రెడ్డి తెలిపారు. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యను కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించినందుకు భారతీయ జనతా పార్టీ నాయకులకు కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల వెంకటేష్, మోతిలాల్ నాయక్, మంగపతి నాయక్, క్యారగారి అరవింద్, గడ్డం మధు తేజ, కిరణ్ రాజ్, చైతన్య, సిఎన్ రెడ్డి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## వంద రోజుల కార్యచరణ ప్రణాళికపై ఇంటింటా ప్రచారం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశముల మేరకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం నాడు బడంగ్ పేట్ నగర పాలక సంస్థ పరిధిలో వివిధ డివిజన్లో కమిషనర్ పి. సరస్వతి అధ్వర్యంలో పదవరోజు కార్యకలాపాలలో భాగంగా అల్మాస్గూడ లోని రాజీవ్ గ్రుహ కల్పలో తడి చెత్త పోడి చెత్త అవగాహాన, ప్రతిజ్ఞతో మానవ హారం నిర్వహించడం జరిగింది. ఇంటింటి ప్రచారంతో పాటు నీటి మట్టలాలో క్లోరినేషన్ పరిక్ష, పోచమ్మ చెరువును కాలని వాసులతో మాట్లాడి చెరువును శుద్ధి చేయిస్తా అని చెప్పడం జరిగినది. ప్రభుత్వ పాఠశాలలో తరగతి గధులు, పరిసరాలు శుభ్రపరచడం, బాలాపూర్ సిఎన్ రెడ్డి కాలనిలోని నాలాలు క్లీన్ చెయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఎంసి శ్యామ్ సుందర్, డి ఈ వెంకన్న, ఆర్వో వెణుగోపాల్ రెడ్డి, మేనేజర్ నగేశ్వరరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ వంకాయల యాదగిర్, మెప్మా శంకర్, ఈ ఈ మౌనిక, వార్డు ఆఫీసర్లు, సానిటేషన్ సిబ్బంది. ఆర్పీలు, ఎస్ హెచ్ జి మహిళలు పోల్గోన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసిన ఎంపిడిఓ



**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పంపిణి పథకంలో భాగంగా లబ్దిదారులకు పెగడపల్లి ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి ఆయా గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మండల నాయకులతో కలిసి ఇండ్లను ముగ్గు పోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ అర్హత సాధించిన లబ్దిదారులు ఇండ్ల నిర్మాణం త్వరగా ప్రారంభించుకోవాలని, ప్రభుత్వం ఇస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమిరిశెట్టి లక్ష్మీనారాయణ, దీకొండ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బీసీ గురుకుల విద్యాసంస్థల సెక్రటరీ సైదులుని కలిసిన

### ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్

**సంస్థాన్ నారాయణపూర్, జూన్ 11(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర బీసీ గురుకుల విద్యాసంస్థల సెక్రటరీ సైదులు ని కలిసిన ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్, బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు గందమళ్ళ ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.. విషయం : మరికొన్ని రోజుల్లో విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గురుకుల విద్యా సంస్థల సమస్యల గురించి. మేము బిజెపి ఓబీసీ మోర్చా తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని బీసీ గురుకుల పాఠశాలల్లో నెలకొన్న సమస్యల మీద మీ దృష్టికి తీసుకువచ్చే విషయాలు ఏమనగా గత విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని బీసీ గురుకుల పాఠశాలలో సమస్యల గురించి మిమ్మల్ని మేము కలిసి వినతి పత్రం ఇచ్చాము పోయిన ఏడాది గతంతో పోలిస్తే బీసీ గురుకులాలలో సమస్యలు కాస్త తగ్గుముఖం పట్టినాయి అయితే మరికొన్ని రోజుల్లో విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా ఈ విద్యా సంవత్సరంలో కూడా సమస్యలు రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని మీ హయాంలో గురుకులాలు మరింత ఉన్నతమైన స్థానాలకు పోవాలని కోరుకుంటూ ఈ దిగువ సమస్యలను మీ దృష్టికి తీసుకురాదలిచాము బీసీ గురుకులాలలో విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా తక్షణమే పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా ఏర్పాట్లు చేయాలి. వందలాది మంది విద్యార్థులకు ఒకటి రెండు మూడు బాత్రూములు ఉన్నట్లు గతంలో మా దృష్టికి వచ్చాయి. కావున సరిపడా టాయిలెట్స్ ఏర్పాటు చేయాలిగురుకులాలు 90% అద్దె భవనాల్లో ఉండడం కారణంగా గతంలో అద్దె చెల్లించని ప్రభుత్వాలు భవన యజమానులు తాళాలు వేసుకున్నారు కావున తక్షణమే అద్దెలు చెల్లించి విద్యార్థులకు అసౌకర్యం లేకుండా చేయాలి. ఇంటర్మీడియట్ విద్యా సంవత్సరం ఇప్పటికే జూన్ 2 తారీఖున ప్రారంభం అయిన సందర్భంగా వారికి పాఠ్యపుస్తకాలు అందలేదని మా దృష్టికి వచ్చింది తక్షణమే వారందరికీ పాఠ్యపుస్తకాలు అందించాలి. ఈ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టేందుకు చర్యలు తీసుకుంటూనే మంచినీరు సదుపాయం కల్పించేందుకు వాటర్ ప్యూరిఫైయర్లు తగిన రీతిలో ఏర్పాటు చేయాలి. గురుకులాలలో ఉన్న ఖాళీలను టీచింగ్ నాన్ టీచింగ్ వెంటనే భర్తీ చేయాలి. గురుకులాలలో పనిచేస్తున్న టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ బదిలీల కోసం పెట్టుకున్న దరఖాస్తులను పరిష్కరించి వారి వారి సొంత జిల్లాలకు పంపించేలా ఏర్పాటు చేయాలి. గురుకులాలలో ఇంటర్మీడియట్ డిగ్రీ కళాశాలలో చదివే విద్యార్థులకు ఇండియన్ సివిల్ సర్వీసెస్, తెలంగాణ రాష్ట్ర పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేలా శిక్షణ ఇచ్చేలా ఏర్పాటు చేయాలి. కొన్ని గురుకులాలలో విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా అనేక రిపేర్లు చేపించని కారణంగా శిథిలావస్థలో ఉన్నాయి కావున వెంటనే బాత్రూంలకు డోర్స్, హాస్టల్లో బెడ్స్ లాంటివి తక్షణం ఏర్పాటు చేయాలి. గురుకులాలకు శాశ్వత భవనాలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది కావున ఆ వైపుగా అడుగులు వేసేందుకు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలి. ఇప్పటికే గురుకులాలలో పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను ఈ విద్యా సంవత్సరంలో కూడా కొనసాగేలా చర్యలు తీసుకోవాలి.ప్రతి గురుకుల పాఠశాలలో కాంట్రాక్టు పద్ధతిలో సేవలందిస్తున్న సిబ్బందికి సమయానికి జీతాలు బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి. గురుకులాలలో ఉండే విద్యార్థులకు ముఖ్యంగా ఆరోగ్య రక్షణ విషయంలో అవసరమైన మందులు ఏర్పాటు హాస్పిటల్ సౌకర్యం డాక్టర్లు, నర్సులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. గత విద్యా సంవత్సరంలో కొన్ని గురుకుల పాఠశాలలో మత సంబంధిత బోధనలు జరిగినవన్నీ మా దృష్టికి వచ్చింది కావున భవిష్యత్తులో అలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి. బీసీ గురుకుల లో ఐదో తరగతిలో మిగిలిన అడ్మిషన్లను ఎస్సీ ఎస్టీలకు ఇస్తూ బీసీల అవకాశాలకు గండి కొడుతున్నట్లు మా దృష్టికి వచ్చింది కావున బిసి గురుకులాలలో సీట్లను బీసీలకే ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి. ఇంటర్మీడియట్ కాలేజీలలో ఆన్లైన్ అప్లికేషన్ పెట్టుకున్న వాళ్లకే అడ్మిషన్లు ఇస్తున్నారని తెలిసింది కావున ఆన్లైన్ పోర్టల్ ఇప్పటికే మూసివేశారు



ఎవరైనా నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వారు ఆర్థిక సమస్యలు ఉన్నవారికి మానవతా దృక్పథంతో మిగిలిన అడ్మిషన్లను ఇవ్వాల్సిందిగా మనవి. గురుకులాలలో పనిచేస్తున్న టీచర్లు ప్రిన్సిపల్ లెక్చరర్ల ట్రాన్స్ఫర్లను వెంటనే పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలి. 4 గురుకులాల్లో పని చేస్తున్న సిబ్బంది యొక్క ప్రమోషన్లను ఎన్నో ఏళ్ల నుంచి పెండింగ్లో ఉన్నట్టు మా దృష్టికి వచ్చింది కావున వాటిని పరిష్కరించాలని కోరుతున్నాం. గురుకులాలలో ఏ జీవో అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్లను నియమించాలి.బీసీ గురుకులాలలో ఖాళీగా ఉన్న ఆర్ సి ఓ పోస్టులను వెంటనే నింపి బాధ్యతలు అప్పగించాలి. గురుకులాలలో ఖాళీగా ఉన్న స్వీపింగ్, శానిటేషన్ పోస్టులను నింపి పరిశుభ్రమైన వాతావరణం కోసం సిబ్బందిని నియమించాలి. 6,7, 8 తరగతులలో మిగిలిన బ్యాక్ లాగ్ ఉన్న ఖాళీలను నిరుపేద ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు వారి పిల్లలకు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. గత ఏడాది కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత బీసీ గురుకులాలలో విద్యార్థులకు కేవలం అకాడమిక్ పాఠాలు మాత్రమే కాకుండా ఇతర ట్రెకింగ్ సేలింగ్ లాంటి వాటిల్లో శిక్షణ ఇచ్చి ఎవరెస్టు ఎక్కడం కోసం పిల్లల్ని పంపించడం గొప్ప విషయం ఇలాగే వచ్చే ఏడాది కూడా మరింతమందికి శిక్షణ కల్పించాలని కోరుతున్నాం. గురుకులాలలో అవినీతి అక్రమాలకు తావు లేకుండా అవినీతికి పాల్పడిన అధికారులను తక్షణమే సస్పెండ్ చేస్తూ వారికి తగిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నారు. తద్వారా అకాడమిక్ వ్యవస్థ బలోపేతం అవుతుంది వచ్చే విద్యా సంవత్సరంలో కూడా క్రమశిక్షణ అవినీతి అక్రమాల విషయంలో నిక్కచ్చిగా వ్యవహరించాలని కోరుతున్నాం. గురుకులాలలో చదువుతున్న విద్యార్థులు దేశస్థాయిలో జరిగే పోటీ పరీక్షలు అయినా ఐఐటి, నీట్ అడ్మిషన్లు పొందేందుకు తగిన రీతిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమం లో ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు సంజయ్ గానాతే,కార్య దర్శిలు జక్కలి రాజు యాదవ్ ప్యారసాని వెంకటేష్ అధికార ప్రతినిధిలు శంకరొళ్ల రవి కుమార్ రాజు నేత (ఓయూ) శరథసింగ్ ఠాగూర్ మల్లేష్ సందీప్ యాదవ్ పాల్గొన్నారు..

